కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
గురువారం 23 నవంబర్ 2023 8 పేజీలు

## రాజన్న హుండీ ఆదాయం రూ.1.07 కోట్లు

సూర్య వేములవాడ



(వివరాలు 2లో)

## మాట ఇస్తున్న...
# చెప్పినవి చేయకుంటే మళ్ళీ ఓటు అడుగను

- రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే
- బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి



సూర్య, హుజూరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి కూడా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, నియోజక వర్గంలో చేస్తామన్న అభివృద్ధి పనులపై మాట ఇస్తున్న పనులు చేయకపోతే మళ్లీ ఎన్నికల్లో ఓటు అడగను అని బిఆర్ఎస్ (మిగతా 2లో)



## సాగునీటికి
# సిస్తు వసూలు చేసిన ఘనత కాంగ్రెస్‌ది

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్ కుమార్

సూర్య జగిత్యాల

సాగు నీటికి సిస్తు వసూలు చేసిన ఘనత కాంగ్రెస్ ది అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపెల్లి, మోరపెల్లి, చల్‌గల్, చర్లపెల్లి, హస్నాబాద్ గ్రామాల్లో బుధవారం కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకంటె ముందు హైద్రాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు వెనుకబడిన (మిగతా 2లో)





# ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా

సూర్య జగిత్యాల ప్రతినిధి



అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. జిల్లాలో ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రణకు

(మిగతా 2లో)

## భూకబ్జా.. బ్లాక్ మెయిల్...
# చీటింగ్ కేసులు పురుమల్ల సొంతం

- రేషన్ కార్డులు, బీసీ బంధు ఇవ్వలేనోడు రేషన్, బీసీ శాఖ మంత్రి
- ఇంట్లో అందరికీ పదవులిచ్చుకుని నిరుద్యోగులకు ఒక్క కొలువు ఇవ్వలేనోడు సీఎం
- జీవితాన్ని పణంగా పెట్టి మీ కోసం నేను పోరాడిన
- బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి సంజయ్

సూర్య,కరీంనగర్ రూరల్

'ఇదిగో కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ నేర చరిత్ర. ఈరోజు పేపర్లో ఫుల్ పేజీతో వచ్చిన ప్రకటన ఇది. ఆయనపై ఉన్న కేసులన్నీ భూకబ్జాలు, బ్లాక్ మెయిల్, చీటింగ్ కేసులే గంగుల కమలాకర్ పై కూడా భూకబ్జాలు, అక్రమ సంపాదన, ఈడీ కేసులున్నయ్ ఇట్లాంటోళ్లకు ఓట్లు వేసి గెలిపిస్తారా?" అంటూ బీజేపీ జాతీయ (మిగతా 2లో)



# మాట ఇస్తున్న...... చెప్పినవి చేయకుంటే మళ్లీ ఓటు అడగను

**(మొదటి పేజి తరువాయి)**

నియోజకవర్గ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ మండలంలోని సింగాపూర్, తుమ్మనపల్లి, మాందాటిపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం గా కేసీఆర్ పరిపాలన ప్రారంభించిన తర్వాత బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారని అన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధి చేయంగా నిరంతరం పని చేస్తున్న కేసీఆర్ ను ప్రజలు ఎన్నుకోవాలని నిర్ణయించుకున్నారని అన్నారు. మూడోసారి కేసిఆర్ ప్రభుత్వమే వస్తున్నప్పుడు ఇక్కడ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కూడా బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని ఆయన అన్నారు. వేరే పార్టీలకు ఓటు వేస్తే ఆ ఓటు దుర్వినియోగం అవుతుందని, అందుకని ఒకసారి ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం ఆలోచించి 24 గంటల ఉచిత కరెంటుతో పాటు 19 వేల కోట్ల రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గత తొమ్మిది సంవత్సరాలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కేసీఆర్ ఎన్నికల సందర్భంగా కొత్త మేనిఫెస్టోలో తెలంగాణ ప్రజల కోసం మరికొన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ముఖ్యంగా మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు 3000 చొప్పున ఆర్థిక సాయం అందించనున్నామని అన్నారు. అంతే కాకుండా రేషన్ కార్డ్ మీద ప్రతి కుటుంబానికి సన్న బియ్యం కూడా అందిస్తామన్నారు. దీంతో పాటు ఆరోగ్యశ్రీని 15 లక్షలకు పెంచుతామని, ఇంట్లో ఎవరైనా అకాల మరణం చెందితే వారి కోసం ప్రభుత్వమే కేసిఆర్ ధీమా ఇంటి ఇంటికి భీమా పథకాన్ని ఏర్పాటు చేసి ఆ కుటుంబానికి 5 లక్షలు అందిస్తామని అన్నారు. ఆలాగే రైతు బంధు కూడా 16000 పెంచుతామన్నారు.

**- నియోజకవర్గ అభివృద్ధికి 1000 కోట్లు తెస్తా.....**

బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తర్వాత హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేసిఆర్ ని ఒప్పించి 1000 కోట్ల రూపాయల నిధులు తెస్తానని, దీంతో నియోజకవర్గంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. మిగిలిపోయిన రోడ్లు, భవనాలు, దేవాలయాలు అన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుంటే మరోసారి ఓటు కోసం మీ ముందుకు రానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలో లేక మూడు గంటల కరెంటు ఇస్తానన్న కాంగ్రెస్, మోటార్ల దగ్గర మీటర్లు పెడతామన్న బిజెపి కావాలో ఆలోచించుకోవాలన్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్, బిజెపి నాయకులు కల్లబొల్లి మాటలు చెప్తున్నారని, అలాంటి మాటలు చెప్పే వారి వలలో పడవద్దని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కెసిఆర్ ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూకబ్జా.. బ్లాక్ మెయిల్.. చీటింగ్ కేసులు పురమల్ల సొంతం

**(మొదటి పేజి తరువాయి)**

ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తాను ఎక్కడా భూకబ్జాలు, అక్రమ దందాలు చేయలేదని ప్రజల కోసం పోరాడితే కేసీఆర్ 74 కేసులు పెట్టి వేధిస్తున్నారని చెప్పారు. “నాది అభివృద్ధి చరిత్ర ప్రజా పోరాటాల చరిత్ర. ఎవరి పక్షాన ఉంటారో ఆలోచించుకోవాలని కోరారు.ఎన్నికల్లో భాగంగా బుధవారం కరీంనగర్ రూరల్ మండలంలోని చేగుర్తి గ్రామానికి వచ్చిన బండి సంజయ్ కు చేగుర్తి, నల్లగుంటపల్లి, దుర్శేడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు పూలు చల్లి, తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. చేగుర్తిలో ఇసుక రీచ్ పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నరన్నారు. కేటీఆర్, గంగుల వాటాదారులు. అడ్డుకుంటే బెదిరిస్తూ కేసులు పెడుతున్నారని ఈ రీచ్ కోసం సపరేట్ రోడ్ వేయించుకుని పెద్ద పెద్ద లారీలతో ఇసుకను తోడ్కొని వెళుతున్నారన్నారు. రోడ్లపై దుమ్ము, సౌండ్ పొల్యూషన్ తో ప్రజలకు చాలా ఇబ్బంది పడుతున్నారుని. ఇసుక రీచ్ నుండి వచ్చే సంపాదనతో మీ అందరికీ ఇండ్లు, పెన్షన్, రోడ్లుసహా గ్రామాన్ని పూర్తిగా అభివృద్ధి చేయొచ్చు. నన్ను గెలిపిస్తే.. ఒక్క ఇసుక లారీని కూడా రానివ్వ.. టైర్లన్నీ కోసి పారేస్తా అన్నారు%ూ%ఈ గ్రామాల్లో పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలే. ఒకరిద్దరికి తప్ప దళిత, బీసీ బంధు ఇవ్వలే%ూ% ఉద్యోగాలు, ఉపాధి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నరన్నారు.వడ్ల కటింగ్ పేరుతో భారీ దోపిడీ చేస్తున్నరు. 40 కిలోల బస్తాకు 3 కిలోలు తరుగు.. ఈ లెక్కన క్వింటాలుకు 10 కిలోలు తాలు పేరుతో గంగుల దోచుకుంటున్నరని పేర్కొన్నారు.కేసీఆర్ ఇస్తానన్న ఫ్రీ యూరియా ఇయ్యనేలేదు. సబ్సిడీలు బంద్ పెట్టి రైతు బంధు పేరుతో ఎకరానికి 10 వేలు మాత్రమే ఇస్తే%ూ% మోదీ ఒక్క ఎకరానికి ఎరువులు, సాయం పేరిట 20 వేలకు పైగా రైతులకు లాభం చేస్తున్నరని తెలిపారు.అందుకే బీజేపీ అధికారంలోకి వస్తే%ూ% వడ్లకు కనీస మద్దతు 3 వేల 1 వంద రూపాయలు ఇస్తం. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఫసల్ బీమా కింద సాయం చేస్తాం.. ఎరువుల సబ్సిడీ, కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ఎకరానికి 20 వేలకుపైగా లబ్ది చేకూరుస్తాం.. దేశానికి అన్నంపెట్టే రైతన్న తల ఎత్తుకుని తిరిగేలా చేస్తామని తెలిపారు..

# సాగు నీటికి సిస్తు వసూలు చేసిన ఘనత కాంగ్రెస్‌ది

**(మొదటి పేజి తరువాయి)**

జిల్లాలుగా కేంద్రప్రభుత్వం ప్రకటించిందని, అటువంటి పరిస్థితి నుండి నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నంపెట్టే రాష్ట్రంగా ఎదగడానికి కారణం సీఎం కేసీఆర్ చలవే అన్నారు. వ్యవసా యానికి 24గంటల ఉచిత కరంటు సరఫరా, చెరువులకు పూర్వవైభవం తీసుకురా వడంతో భూగర్భ జలమట్టం పెరుగడం, ప్రాజెక్టుల ద్వారా నీటి సరఫరా చేయడంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నేడు భూమికి బరువయ్యేలా పంటలు పండుతున్నా యన్నారు. వరి కోతల సమయం కావడంతో ఎక్కడ చూసినా ధాన్యపు రాశులే కనపడుతున్నాయన్నారు. తాటిపెల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువకు మోటర్లు పెట్టుకొని పంటలకు నీరు పెట్టుకుంటుంటే అధికారులు కరంటు కట్ చేశారని, కరంటు పునరుద్దరిం చాలంటూ మీతో పాటు నేను కూడా రోడ్డుపై బైఠాయించానని, విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెల్లడంతో రైతులు రాష్ట్రంలోని ఏ కాలువకు మోటర్లు పెట్టుకున్నా కరంటు కట్ చేయవద్దని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. గతంలో కాంగ్రెస్, బీజేపీల పాలనను చూసింద్రు...వాళ్ల పాలనలో వ్యవసాయానికి కరంటు ఎట్టించ్చింద్రో కూడా చూసింద్రు...ఎన్ని కష్టాలు పడ్డరో గుర్తుంచుకోవాలని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ వ్యవసాయానికి కరంటు ఎట్లిస్తున్నరనే విషయాన్ని పరిశీలించాలన్నారు. 24 గంటల కరంటుతో రాత్రి పూట పంట పొలాల కాడికి పోవాల్సిన పరిస్థితిని సీఎం కేసీఆర్ తప్పించాడని, దీంతో రైతులు రాత్రి సమయాల్లో కుటుంబంతో కలిసి గడుపుతున్నారని, కరంటు పోతుందనే రంది లేకుండా పొద్దుననే పనిచేసుకుంటున్నరు...వీలైతే వేరే పనులకు సైతం వెలుతున్నారని, వ్యవసా యానికి 3గంటల కరంటు సరిపోతుందని, 10హెచ్‌పీ మోటార్లు పెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, మూడు గంటల కరంటు సరిపోతుందా....10హెచ్‌పీ మోటర్లు రైతులకు భారం కాదా అని ఆలోచించాలని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కరంటు కష్టాలు తప్పవన్నారు. భూములకు తహసీల్ వసూలు చేసి, సాగు నీటికి శిస్తులు గుంజి సర్కారు నుండి పైసా సాయం చేయిన కాంగ్రెస్ పార్టీ నేడు ఆడబిడ్డల వివాహాలకు తులం బంగారం ఇస్తామని ప్రచారాలు చేస్తున్నారని, వాల్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకియ్యలేదని, కేవలం అధికారం కైవసం చేసుకోవడానికి మాత్రమే దొంగ హామీలు ఇస్తున్నారని, వారి మాయలో పడొద్దన్నారు. రూ. 200ఉన్న ఆసరా పెన్షన్‌ను తొలుత వెయ్యికి, ఆ తర్వాత రూ. 2వేలకు పెంచామని, త్వరలోనే రూ. 5వేలకు పెంచుతామని, దివ్యాంగులకు కూడా రూ. 6వేలు చేస్తామని, సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు రూ. 3వేల పెన్షన్‌ను, భూమిలేని నిరుపేదలకు రైతు బీమా తరహాలోనే రూ. 5లక్షల ఉచిత బీమాను అందిస్తామని, రేషన్ ద్వారా సన్నబియ్యం అంది స్తామని, రూ. 400కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తా మన్నారు. హామీలన్నీ అమలు చేసిన తర్వాతనే మళ్లీ ఓట్లు అడుగుతామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో దళితులను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఆడబిడ్డల పెండ్లిలకు కళ్యాణ లక్ష్మీ పథకాన్ని ప్రారంభించి తొలుత రూ. 50వేలు, ఆ తర్వాత రూ.75వేలు, ఇప్పుడు లక్ష రూపాయలు అందిస్తున్నామని, అ తర్వాత కళ్యాణలక్ష్మీ పథకాన్ని బీసీలకు, అగ్రవర్ణ ఎదలకు సైతం అమలుపర్చామన్నారు. 50యూ నిట్లు ఉచిత కరంటు ఉండగా, దీనిని 100 యూనిట్లకు పెంచామని, దళితులను మరింత అభివృద్ది చేసేందుకు దళిత బందు పథకాన్ని అమలుపర్చామన్నారు. మంచినీల్ల బావి నుండి చల్‌గల్ వరకు గల జాతీయ రహదారిని నాలుగు లైన్ల రహదారిని సైతం నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడి నాలుగు లైన్ల నిర్మాణానికి నిధులు తెచ్చామని, రోడ్డు పనులు సైతం ప్రారంభయయ్యాయన్నారు. రానున్న కాలంలో అర్హులైన ప్రతి దళితు కుటుంబానికి దళితబంధు అమలు చేస్తామన్నారు. జగిత్యాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ది చేశామని, రోడ్లు వేశామన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశానన్నారు. జగిత్యాల నుండి కిష్టంపేట వరకు రోడ్డు బాకీ పడిందని, మళ్లీ గెలిపిస్తే కిష్టంపేట రోడ్డును సైతం వేయిస్తానన్నారు. కార్నర్ మీటింగ్‌కు వచ్చిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్‌కు గ్రామ మహిళలు, గ్రామస్థులు మంగళహారుతులు, డప్పు చప్పుల్లతో ఘన స్వాగతం పలికారు.



# రాజన్న హుండీ ఆదాయం రూ.1.07 కోట్లు

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం 15 రోజుల హుండీ లెక్కింపు చేపట్టారు. నగదు రూ.1.07 కోట్లు బంగారం 227 గ్రాములు, వెండి 6కిలోల,600గ్రాములు గా భక్తులు సమర్పించుకున్నారు. లెక్కింపు కార్యక్రమాన్ని కృష్ణ ప్రసాద్, కరీంనగర్ ఏసి చంద్రశేఖర్ ఆలయ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం

**(మొదటి పేజి తరువాయి)**

95973 ఆర్డర్ పెట్టామని, ఇప్పటివరకు 66735 కార్డులు పంపిణీ చేశామని అన్నారు. మిగతా 2923 కార్డులు వెండర్ నుండి తెప్పించి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంట ున్నామని అన్నారు. ఓటరు సమాచార స్లిప్పులు ఇప్పటివరకు 81.29 శాతం పంపిణీ చేశామని, వీటితో పాటు సి విజిల్ కరపత్రాలను కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించు కొనుటకు జిల్లాలో 1141 ఉన్నాయని, ఈ నెల 24,25 తేదీలలో ఇంటినుండి ఓటుహక్కు వినియోగించు కొనుటకు 72 టీమ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహిం చేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో లో యస్.జి.యఫ్ జోనల్ స్థాయి స్విమింగ్ పోటీలు

**సూర్య,కరీంనగర్ రూరల్**



స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో బుధవారం యస్.జి.ఎఫ్. జోనల్ స్థాయి స్విమింగ్ పోటీలను ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో స్విమింగ్ కేజ్ ప్రత్యేకత ఉన్నదని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందినదని తెలిపారు.ప్రతిరోజు స్విమింగ్ చేయడం ద్వారా శరీరం అలకగా ఉంటుదని రోజంతా ఉషారుగా ఉంటామని ప్రత్యేకంగా రోజు వారి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకొని అగ్రగామిగా ఉంటామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన 200 పైగా విద్యార్థుల ప్రదర్శించిన క్రీడా స్ఫూర్తి చాలా ఆదర్శనీయమైనదని తెలుపుతూ నేడు నిర్వహింప బడినటువంటి అండర్ 14 , 17 బాలబాలికల ఎంపిక పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యస్.జి.యస్ కార్యదర్శి, చంద్రశేఖర్ , సీనియర్ స్విమింగ్ కోచ్ ఇతర ప్రతినిదులు,టీం కోచ్లు, మేనేజర్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

# బిఆరెస్ లో చేరిన బిజెపి నాయకులు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణానికి చెందిన పలువురు బిజెపి నాయకులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలో బిఆరెస్ లో చేరారు. బిజెపి నాయకులు రొడ్డవేణి రాజు,మంద రవి, సంతోష్ గుప్తా, జాగిరి రాజేందర్ బిఆరెస్ సీనియర్ నాయకులు గోవులకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా ఎమ్మెల్యే బిఆరెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆరెస్ గెలుపు కు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కరెంట్ కావాలా.... కాంగ్రెస్, బీజేపీ లు కావాలా ఆలోచన చేయాలి

## - బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, జమ్మికుంట రూరల్**

తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా..... కాంగ్రెస్, బీజేపీ లు కావాలా ఆలోచన చేయాలని బిఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సమావేశాలలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ మూడోసారి కేసిఆర్ ప్రభుత్వమే వస్తున్నప్పుడు ఇక్కడ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కూడా బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని ఆయన అన్నారు. వేరే పార్టీలకు ఓటు వేస్తే ఆ ఓటు దుర్వినియోగం అవుతుందని



అన్నారు. ఒకసారి ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం ఆలోచించి 24 గంటల ఉచిత కరెంటుతో పాటు 19 వేల కోట్ల రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గత తొమ్మిది సంవత్సరాలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కేసీఆర్ ఎన్నికల సందర్భంగా కొత్త మేనిఫెస్టోలో తెలంగాణ ప్రజల కోసం మరికొన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ముఖ్యంగా మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ. 3000 చొప్పున ఆర్థిక సాయం అందించనున్నామని అన్నారు. రేషన్ మీద ప్రతి కుటుంబానికి సన్న బియ్యం కూడా అందిస్తామన్నారు. ఆరోగ్యశ్రీని రూ. 15 లక్షలకు పెంచుతామని, ఇంట్లో ఎవరైనా అకాల మరణం చెందితే వారి కోసం ప్రభుత్వమే కేసిఆర్ ధీమా ఇంటి ఇంటికి భీమా పథకాన్ని ఏర్పాటు చేసి ఆ కుటుంబానికి రూ. 5 లక్షల అందిస్తామని



అన్నారు. రైతు బంధు కూడా రూ. 16,000 పెంచుతామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కేసిఆర్ ని ఒప్పించి రూ. 1000 కోట్లు తీసుకువచ్చి హుజురాబాద్ ని అభివృద్ధి చేస్తానన్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మిగిలిపోయిన రోడ్లు, భవనాలు, దేవాలయాలు అన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారలో భాగంగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుంటే మరోసారి ఓటు కోసం మీ ముందుకు రానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారాలు

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్దతుగా వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో గడపగడపకు ప్రచారం ప్రారంభించారు. ఉదయం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. కాగా వీణవంక మండలం దేశాయిపల్లిలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, నర్సింగాపూర్ లో గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, వల్భాపూర్ లో సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, కామిడీ శ్రీనివాస్ రెడ్డి లు గ్రామాలలో గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో గురువారం పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బహిరంగసభను నిర్వహిస్తున్నారు జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో జరగనున్న సభా ఏర్పాట్లను హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి పరిశీలించారు సభకు తరలివస్తున్న ప్రజలకు సౌకర్యాలతో పాటు బారికేడ్ ల ఏర్పాటు వాహనాల పార్కింగ్ సౌకర్యాలను ఆయన పరిశీలించారు ఆయన వెంట జమ్మికుంట సిఐ రమేష్ తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు సమ్మిరెడ్డి వెంకన్న సాయిని రవి పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

## మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు... జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం లక్ష మందితో కాంగ్రెస్ విజయభేరీ సభబహిరంగ సభ నిర్వహిస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు 9సంవత్సరాల దొరల పాలన అంతం విజేయవంతం చేయడానికి ప్రజలు, నాయకులు కార్యకర్తలు తరలిరావాలని అమలు కానీ హామీలు ఇచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుందనివిమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పగానే 400లకే మేమిస్తామని బిఅరెస్ వాళ్ళు అంటున్నారని దేశ చరిత్రలో మొదటి సారి 2004లో ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ,ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు ఆనాడు ఏకకాలంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బిఆర్ఎస్ బిజెపికి అవకాశం ఇచ్చారు ఈ ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసే బాధ్యతను ప్రణవ్ తీసుకుంటాడని తెలిపారు ఈ సమావేశంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సలీం, బీసీ సెల్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, దాసరి సంఘం జిల్లా అధ్యక్షులు దాస్యం సత్యం, యూత్ కాంగ్రెస్ నాయకులు పనికిల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు గారంపల్లి సంతోష్, మేకల రామస్వామి, కాగితం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటి ప్రచారంలో పాడి కార్తిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**

ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి గెలుపు కోసం కౌశిక్ రెడ్డి సోదరుడు పాడి కార్తీక్ రెడ్డి వీణవంక లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం బిఆర్ఎస్ కొత్త మేనిఫెస్టో రూపొందించారని, మేనిఫెస్టోలో పేద ప్రజల అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గడప గడప కు తిరుగుతూ హుజురాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీల కుమార్ స్వామి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, ఉప సర్పంచ్ భాను చందర్ తో పాటు వార్డు మెంబర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమీషనరేట్ లో గల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ను బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీచేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్థుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అవసరమైన అన్నీ ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు, లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలని, పాత ఎన్నికల నేరస్థులు, రౌడీ షీటర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల ప్రక్రియ కు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బందితో వారికి కేటాయించబడ్డ ప్రాంత పరిధి గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరగనున్నందున రెట్టించిన ఉత్సాహంతో, పటిష్ట ప్రణాళికతో పనిచేయాలన్నారు. మోడల్ కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టాలని, గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. నిఘా వ్యవస్థను పటిష్ట పరచి అనుమతి లేని సమావేశాలు, విందు కార్యక్రమాలు, అక్రమ పంపిణీలను గుర్తించి భాద్యులతో పాటు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలనీ, ఉల్లంఘిస్తే బౌండ్ డౌన్ చేసి పూచికత్తు సొమ్ము మొత్తాన్ని జప్తు చేయాల్సి వస్తుందని మరియు జైలు శిక్షకూడా విధించబడుతుందని, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీస్ వారికి పూర్తిగా సహకరించాలని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే ప్రయత్నం చేసిన లేదా పాల్పడిన చాలా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.వారి కదలికలపై



ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల నియమావాళిని రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు పరచాలన్నారు.విధుల్లో పక్షపాత వైఖరి ప్రదర్శించినా లేదా నిర్లక్ష్యంగా వ్యవహారించినా శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ ఎస్. హెచ్. ఓ ఇన్స్పెక్టర్ రవికుమార్ , సబ్ ఇన్స్పెక్టర్ లు స్వామి, కళ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మాలల హక్కులను కాపాడిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని వెల్లడి

## - గంగుల కమలాకర్ కు మద్దతు ప్రకటించన జేఏసీ నేతలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మాలల అభివృద్ధికై కృషి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని... రాష్ట్ర మాల సంఘాల జేఏసీ కన్వీనర్ నల్లాల కనకరాజు అన్నారు. నగరంలోని మంత్రి కార్యాలయం లో మాల సంఘ నేతలతో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ పార్టీకే అందిస్తున్నామని ప్రకటించారు. మెజారిటీ మాల సంఘాలు ఏకమై... జేఏసీగా ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ వెంట ఉన్న ఏకైక కులం మాల కులమేనని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలు అందించేందుకు మూడోసారి సీఎంగా కేసీఆర్ గెలువాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ తోపాటు పలు ప్రాంతాలలో పర్యటిస్తూ... కారుగుర్తుకే ఓటెయ్యాలంటూ మాలలను చైతన్యవంతులను చేస్తున్నామని తెలిపారు.



గంగుల కమలాకర్ నాయకత్వంలో కరీంనగర్ నియోజకవర్గం చాలా అభివృద్ధి చెందిందని కొనియాడారు. అంతర్జాతీయ స్థాయిలో నగరాన్ని డెవలప్ చేశారని గుర్తుచేశారు. మాలల సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వ నెరవేరుస్తామన్నందుకే పూర్తి మద్దతు ప్రకటించామని.... జేఏసీ చైర్మన్ చెరుగు రాంచందర్ అన్నారు. ప్రతి పట్టణంలో మాల భవనం కోసం స్థలాలను కేటాయిస్తూ... నిధులు అందించాలని కోరారు. గంగుల కమలాకర్ ను నాలుగోసారి గెలిపించి... ప్రజలు బ్రహ్మరథం పట్టాలని కోరారు. హైదరాబాద్ లో భారీ అంబేడ్కర్ విగ్రహంతోపాటు సచివాలయానికి ఆయన పేరు పెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. 2వేలకు పైగా గురుకులాల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. పేద విద్యార్థుల విదేశీ విద్యకోసం 25లక్షల రూపాయలు అందిస్తున్నారని గుర్తుచేశారు. గంగుల కమలాకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాల సంఘాల జేఏసీ కన్వీనర్ నల్లాల కనకరాజు, చైర్మన్ చెరుకు రాంచందర్, రావుల అంజయ్య, మాల సంఘ జేఏసీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో , రాష్ట్ర మాల సంఘాల జేఏసీ కన్వీనర్. నల్లాల కనుకరాజ్ జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్, జేఏసీ చీఫ్ అడ్వైజర్ రావుల అంజయ్య, గంటల రేణుక తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో వలసల జోరు


**- నియోజకవర్గ స్థాయి లీడర్లు, వార్డు సభ్యులు పార్టీలోకి వలసలు - బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల**

**సూర్య వెల్గటూర్**

నియోజకవర్గ వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీలోకి పెద్దఎత్తున వలసలు కొనసాగుతున్నాయి. ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరుగు తున్న అభివృద్ధి, సబ్బండ వర్గాలకు అందుతున్న సంక్షేమ ఫలాలను స్వాగతిస్తు వివిధ పార్టీల నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకుంటున్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల పరిధిలోని మొక్కట్రావు పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 10 వ, వార్డు సభ్యురాలు శైలజ,9 వ, వార్డు సభ్యురాలు మేకల రాధ, వారి అనుచరులు సుమారు.20 మంది బుధవారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్



పార్టీ లో చేరారు.అలాగే గొల్లపల్లి మండల జడ్పీటిసి గొస్కు ల జలందర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు.అలాగే వైఎస్ఆర్టిపి ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి ప్రేమ్ సాగర్ తన అనుచరులతో బుధవారం ధర్మపురి పార్టీ కార్యాలయంలో మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పెగడపల్లి మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు ధర్మపురి పార్టీ కార్యాలయంలో మంత్రి సమక్షంలో చేరారు. వీరందరికీ మంత్రి కొప్పుల గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... రాష్ట్రంలో రైతుల కు ఉచిత విద్యుత్, రైతు బంధు,రైతు భీమా,ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాధిముబారక్, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తూ దేశంలోనే ఆదర్శ వంతమైన పాలనను సిఎం కేసీఆర్ అందిస్తున్నారని.సిఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి ని చూసి ప్రజలు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.



## ప్రచారంలో వాళ్ల స్టైలే వేరు

**కాంగ్రెస్ పార్టీ వాళ్ళ దగ్గరికి వెళ్లి ఓటు వేయమన్న బిఆర్ఎస్ లీడర్లు**

**సూర్య వెల్గటూర్**



వాళ్ళు మాములు లీడర్లు కొప్పుల ఈశ్వర్ అంటే వాళ్లకు ఎనలేని ప్రేమ... తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో భాగంగా మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాల్లో ప్రత్యర్థి పార్టీ వాళ్లకు బిఆర్ఎస్ పార్టీ లీడర్లు చెమటలు పట్టిస్తున్నారు. ప్రచారంలో దూసుకుపోతూ...కొప్పులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నరు. ఎన్నికల ప్రచారంలో సహజంగా ఒక అభ్యర్థికి మరో అభ్యర్థి తారసపడే సందర్భాలు చాలా తక్కువగా ఉంటాయి. ఇక ఎన్నికల ప్రచారాన్ని సాగించే క్రమంలో ప్రత్యర్థి పార్టీల ఇళ్ళ వైపు కానీ చాలామంది నాయకులు వెళ్లరు. కానీ మండల కేంద్రంలో కొంతమంది నేతలు మాత్రం ప్రత్యర్థి పార్టీల కు సంసందించిన కార్యకర్తల ఇళ్లలోకి వెళ్లి కూడా తమకే ఓటేయమని కచ్చితంగా అడుగుతున్నారు. అటువంటి సందర్భమే బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో. రంగు తిరుపతి, బి. సుధారాణిరామస్వామి,పెద్దూరి భరత్ కుమార్, గంధ్ర విష్ణువర్ధన్ రావ్, జూపాక కుమార్ ,గంధ్ర వంశీ కృష్ణ రావు, పొనుగోటి రామ్మోహన్ రావ్, గంధ్ర నర్సింగ రావ్, కనపర్తి సుధాకర్ రావ్, గుండ జగదీశ్వర్, బందెల నర్సయ్య, బందెల రాజయ్య,కొప్పుల ప్రవీణ్, పరాంకుశం సాయి, పందిరి వెంకటేష్, కొండా సాయినాథ్, గుమ్మల తిరుమలేష్ రంగు మనిదీప్ గుమ్ముల అజిత్ దినేష్, రమేష్, చందు, ప్రవీణ్, అనిల్ తేజ, రవి, అవినాశ్ గాడిపెల్లి మహేష్, , గాజుల సుమన్,శివరాత్రి నరేష్, ద్యావనపెల్లి శివరాజం, ఎర్రోళ్ల మహేష్, వీరితో పాటు వివిధ కుల సంఘాలు,భారీ గా మహిళలు పాల్గొన్నారు.

### అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసింది బి.ఆర్.ఎస్.

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**సూర్య,రాయికల్**



తెలంగాణ రాష్ట్రం లో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసింది కేవలం బి ఆర్ ఎస్ పార్టీ నే అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం లోని అయోధ్య,ఆలూరు గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాల సభ్యులు బి. ఆర్. ఎస్.పార్టీలో చేరగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఆలూరు గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామ యువకులు,రాయికల్ మండల అయోధ్య గ్రామానికి చెందిన ముదిరాజు, యాదవ,శాలివాహన కుల సంఘ సభ్యులు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం కుల సంఘాలకు అమలు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా వేసి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గాఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అయోధ్య,ఆలూరు గ్రామ ప్రజాప్రతినిధులు జీవన్ రెడ్డి,భాస్కర్ రావు,ఎంపిటీసీ సురేందర్ రెడ్డి,రైతు సమన్వయ కమిటీ జిల్లా సభ్యులు లాల్హవుల రాజన్న యాదవ్,పార్టీ అధ్యక్షుడు కొల శ్రీనివాస్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంజయ్ గెలుపు కోసం బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని ఐదో వార్డు కౌన్సిలర్ లంక గంగాధర్ మరియు బిఆర్ఎస్ నాయకులు కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ గెలవాలని వార్డులో ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలతో కేసీఆర్ నిర్వహించిన ప్రభుత్వ పథకాలను వివరిస్తూ అలాగే ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు కోరుట్ల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని మరింత అభివృద్ధికి వారి తనయుడు సంజయ్ ని కారు గుర్తుకు ఓటు వేసి అత్య అధిక మెజార్టీతో గెలిపించాలని వార్డులోని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బర్ల అర్జున్,జెట్టి మారుతి, నల్ల మహేష్ కొలిచెల్మెల లత, ద్యావతి అరుణ,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మండలంలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం.

**సూర్య ఇబ్రహీంపట్నం**

మండలంలోని తిమ్మాపూర్ యామాపూర్ గూడూరు వేముల కుర్తి బకీర్ కొండాపూర్ గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ బుధవారం ప్రచారం చేపట్టారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని గత తొమ్మిది సంవత్సరాలలో అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని 24 గంటల కరెంటు రైతు బీమా రైతు బంధు పెన్షన్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని మూడవసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్ దేవయ్య నాయకులు జగన్ రావు దశరథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, మెట్ పల్లి టౌన్**

పట్టణంలోని వెంకటరెడ్డి గార్డెన్స్ లో కోరుట్ల నియోజకవర్గ గౌడ సంఘ ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా జరిగింది. గ్రంథాలయ చైర్మన్ గౌడ సంఘ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పూదారి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు వారి తనయుడు పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు చేయనిది తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గీతా కార్మిక పింఛన్, అలాగే గీత కార్మికులు ప్రమాదవశత్తు చనిపోతే బీమా ఐదు లక్షలు, ప్రమాదవశత్తు చెట్టు మీదికి వెళ్లి కింద పడితే ఆర్థిక నష్టపరిహారము తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. అలాగే మరింత ఆర్థిక అభివృద్ధి కోసం హైదరాబాదు నుండి మహానగరాల్లో నీరా సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. గీత కార్మికులకు చెట్లు పెంపకానికి స్థల సేకరణ చేసి ఇవ్వడం జరిగిందని. అందులో ఈత, తాటి మొక్కలు నాటించడం హరితహారం లో భాగంగా జరిగిందని, దీని ద్వారా గీత కార్మికులకు ఉపాధి కార్యక్రమాలు చేసిందని మీరు తెలంగాణ ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఇక్కడ కోరుట్ల నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనయుడు కల్వకుంట్ల సంజయ్ ని గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ఆనంద గౌడ్, రాజేశ్వర్ గౌడ్, చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్, నరేందర్ గౌడ్, ఎసుగందుల శ్రీనివాస్ గౌడ్, అన్నం అనిల్ రాజా గౌడ్, జుంగుల మారుతి గౌడ్, ఏపూరి శ్రీనివాస్ గౌడ్, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సాయిరాం, బుద్ధం శరత్, గుగ్గిళ్ల సురేష్, సత్యనారాయణ, పొన్నం శ్రీనివాస్ గౌడ్, వన్నెల శ్రీనివాస్, నియోజకవర్గ గ్రామ గ్రామ సంఘ అధ్యక్షులు, సభ్యులు, గీతా కార్మికులు పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను బుధవారం ఎస్పీ సంప్రీత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో, లాక్ అప్ రూమ్ ను 5%ా% అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేసారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్తులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని, వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవీంద్ర రెడ్డి, సి.ఐ లక్ష్మీనారాయణ , ఎస్.ఐ ఉమాసాగర్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో సంజయ్ గెలుపే లక్ష్యంగా ప్రచారం

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని ఐలాపూర్, సంగెం గ్రామాలలో కోరుట్ల నియోజకవర్గం బి ఆర్ ఎస్ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపే లక్ష్యంగా జడ్పిటిసి లావణ్య రాజేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాడిశెట్టి రాజేష్ లు బుధవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న పథకాల గురించి వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో కోరుట్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ , జడ్పిటిసి లావణ్య రాజేష్, ఎంపీపీ తోట నారాయణ , రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటీ వెంకట్రావు %ాజూ% చైర్మన్ గడ్డ ఆది రెడ్డి సర్పంచ్ నరసయ్య, భూమయ్య వార్డ్ మెంబర్, మండల పార్టీ కుటుంబ సభ్యులు, పాల్గొనడం జరిగింది

## శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్ల పంపిణీ

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా అధ్యయన పుస్తక సామాగ్రిని, బుధవారం మండల విద్యాధికారి గంగుల నరేష్ శం విద్యార్థుల కు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ విజ్ఞాన శాస్త్రంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ గురించి విలువైన విషయాలను అందించారు. అలాగే నాసా పరిశోధన కేంద్రంలో ప్రయోగాలు చేసే అవకాశం కోసం కోరుట్ల విద్యార్థులు ప్రయత్నించడం గొప్ప విషయమని, దీనిని విద్యార్థులు అకుంఠిత దీక్షతో ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదిగి అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాల చైర్మెన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య , ఎజిఎం రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరావు,డీన్ రాజా, ఉపాధ్యాయులు అనిల, సాగర్, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్

**-ఓటు గోప్యత పాటించేలా పటిష్ట చర్యలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం సిద్దిపల్లి గ్రామంలో, రామగిరి మండలం బుధవారంపేట గ్రామంలో జరుగుతున్న ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ బుధవారం పరిశీలించారు. అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ కమాన్ పూర్ మండలం సిద్దిపల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రం 49 పరిధిలో, రామగిరి మండలంలోని బుధవారంపేట గ్రామంలో పోలింగ్ కేంద్రం 284 పరిధిలో ఇంటి నుంచి ఓటు సేకరణ ప్రక్రియను పరిశీలించి, ఇంటి నుంచి ఓటు సేకరణ ప్రక్రియ నిబంధనల ప్రకారం జరుగుతుందని అన్నారు. ఇంటి నుంచి ఓటు స్వీకరించే షెడ్యూల్ వివరాలు పోటీ చేసే అభ్యర్థులకు అందించామని, వారి ఏజెంట్ లు సైతం బృందాలతో ఇంటి వద్దకు వెళ్ళవచ్చని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులకు, 80 ఏళ్ళు పైబడిన వృద్ధులకు భారత ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, మన జిల్లాలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వారి కోసం ప్రత్యేక ఎన్నికల బృందాలు ఏర్పాటు చేసి ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు సేకరిస్తున్నామని అన్నారు. పోలింగ్ సమయంలో ఓటర్ కు గోప్యత ఉండే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, బ్యాలెట్ పత్రాలతో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, పోలీసు అధికారులతో బృందంగా వెళ్ళి ఓటర్ల నుంచి ఓటు స్వీకరిస్తున్నామని, ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ ఏ.మోహన్ రెడ్డి, ఎంపిడిఓ విజయ్ కుమార్, ఎంపీఓ శేషయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దాడి పై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన శ్రీధర్ బాబు

**సూర్య మంథని రూరల్**



మంథని శాంతియుత ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేస్తాము అని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంథని నియోజక వర్గంలో మంగళవారం రాత్రి మహాముత్తారంలో ఓడేడు సర్పంచ్ బక్కారావుపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ మ%శీ%థని చౌరస్తాలో నడి రోడ్డుపై నిల్చుంటా బీఆర్ఎస్ నేతలను వచ్చి నన్నుచంపమను అంటూ పోలీసులపై మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంథనిలో రౌడీయిజం, గూండాయిజం చేసే సంస్కృతిని ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్.. స్థానిక బిఆర్ఎస్ అభ్యర్థి గురించి మాట్లాడితే బక్కన్నకు పట్టిన గతే కాంగ్రెస్ నాయకులకు పడుతదని సోషల్ మీడియాలో వార్నింగ్ ఇచ్చిన బీఆర్ఎస్ నేతపై చర్యలు తీసుకోవాలి ఎన్నికల్లో ఇతర పార్టీల అభ్యర్థులు పోటీ చేయవద్దా అని ముఖ్యమంత్రి కేసీఆర్ ను, ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. బక్కన్న అనే వ్యక్తి ప్రజాస్వామ్య విధానాలపై నమ్మకంతో ఒక గ్రామ సర్పంచిగా ఎన్నుకోబడ్డ వ్యక్తి.ఇలాంటి చిల్లర రాజకీయాలను వెంటనే ఆపేయ్యండి.. లేదంటే తగిన పరిణామాలను ఎదుర్కొవల్సి వస్తుంది అని శ్రీధర్ బాబు హెచ్చరించారు

## సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

**-అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య, సెంటినరీ కాలనీ**


సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ కమాన్ పూర్ మండలంలోని సిద్దిపల్లి గ్రామంలో, రామగిరి మండలం కలవచర్ల గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, రైతులు ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు,టార్పాలిన్లు, క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు తెలిపారు. పరిమితికి లోబడి మాత్రమే వాహనాలలో ధాన్యం నింపాలని, ఓవర్ కెపాసిటీ కావద్దని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్రక్ షీట్ లో జనరేట్ చేయాలని , రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తప్పనిసరిగా టార్పాలిన్లు అవసరమైన మేర ఏర్పాటు చేసి అకాల వర్షాల కారణంగా ధాన్యం నష్టపోకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఓటమి భయంతోనే బీఆర్ఎస్ పై దాడులు

**- ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్**

**సూర్య ముత్తారం**



మంథనిలో శ్రీధర్ బాబుకు ఓటమి భయం పట్టుకొని బీఆర్ఎస్ నాయకులపై దాడి చేపిస్తున్నాడని ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ పేర్కొన్నారు. బుధవారం ముత్తారంలో ఆయన స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ మహా ముత్తారం మండలం మీనాజీపేటలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి రాజిరెడ్డి పై ముత్తారం మండలం ఓడేడు సర్పంచి, మాజీ నక్సలైట్ బక్కారావు కత్తులతో దాడులకు దిగడం పిరికిపంద చర్య అని ఆరోపించారు. సింగిల్ విండో చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ అడవిలో నక్షలైటుగా ఉన్నప్పుడు భయపడ్డారు కావచ్చు కానీ ఇప్పుడు నీకు ఎవరు భయపడరు బక్కన్న జాగ్రత్త అని హెచ్చరించారు. శ్రీధర్ బాబుకు ఎన్నికల సమయంలో గుండాలను, మాజీలను దింపడం ఆనవాయితి అని విమర్శించారు. ఆ తర్వాత మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, మాజీ సర్పంచుల మండల కన్వీనర్ చిలకల అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పై జరిగిన దాడులను ఖండించారు.బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మౌనం పై భగ్గుమన్న నాయకులు బీఆర్ఎస్ నాయకులపై జరిగిన దాడిని ఖండిస్తూ విరుచుకు పడ్డ నాయకులు ఈ విషయంపై ఓడేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డిని మాట్లాడాలని కోరగా ఆయన మౌనంగా ఉండటంపై ఆ నాయకులు మమ్మల్ని ఎందుకు మాట్లాడమన్నారని పార్టీ అధ్యక్షులైన మీరెందుకు మాట్లాడరని భగ్గుమన్నారు. దాడికి పాల్పడిన మాజీ నక్సలైట్ మా గ్రామం నేను ఎలా మాట్లాడాలి, ఉండమంటే ఉంటా వెళ్ళమంటే వెళ్తానని అనడంతో మాకైతే దగ్గర కాదా అని పార్టీ మండల అధ్యక్షుని అడగడం చర్చనీయమైంది. పార్టీలో ఎన్నికల్లో ఊరు, వాడ, అన్నదమ్ములు అనే తేడా ఉండదు కదా అందరూ మాట్లాడాలని అనుకొచ్చారు. ఒక నాయకుడేమో తప్పించుకొని రాలేదని చర్చ పెట్టారు. ఎట్టకేలకు పార్టీ అధిష్టానం మేరకు కొందరు మాట్లాడారు ,మరికొందరు మాట్లాడకపోవడంపై ఆ పార్టీ నాయకులు భగ్గుమన్న విభేదాలు చర్చా వేదికకు దారితీశాయి. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు అల్లం తిరుపతి, నాయకులు చల్ల సమ్మయ్య, ఇల్లందుల అశోక్, శేరు స్వామి, గాదం శ్రీనివాస్, పప్పు చంద్రమౌళి, రామగల్ల మధుకర్, ఐత రాజు పాల్గొన్నారు.

## దాసరికే మా మద్దతు.

**- ఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం.**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డికి మా పూర్తి మద్దతు ఇస్తున్నట్లు సమాజ్ వాది పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ తెలిపారు. పెద్దపల్లి బస్టాండు అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం ఎస్పీ అధినేత స్వర్గీయ ములాయం సింగ్ యాదవ్ జయంతిని నిర్వచించారు. ములాయం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తున్నట్లు ప్రకటించారు. పెద్దపల్లిలో దాసరి మనోహర్ రెడ్డి గెలుపుకోసం తనవంతుగా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బత్తిని లక్ష్మన్, వెంకటరమణ, రాకేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## నిజాయితీపరులకు ఓటు వేసి గెలిపించాలి...

**జై భారత్ సంస్థ జాతీయ కార్యదర్శి కే,లోకనాథ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సత్యనారాయణ,**

**సూర్య మంథని రూరల్**



నిజాయితీపరులకు ఓటు వేసి గెలిపించాలని జై భారత్ సంస్థ జాతీయ కార్యదర్శి కే లోకనాథ్,సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సత్యనారాయణ లు అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో జై భరత్ సంస్థ ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య సదస్సు యాత్రలో భాగంగా పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్లలో చైతన్యం కల్పించే విధంగా జై భారత సంస్థ తరఫున ప్రచారం చేస్తున్నామని, జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నిజాయితీపరులను ఎన్నుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని వారన్నారు. ప్రజలు చైతన్యవంతులై నిజాయితీపరులకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జై భారత్ సంస్థ రాష్ట్ర కార్యదర్శి బోయ సుధాకర్ , జాతీయ సహాయ కార్యదర్శి ఆంజనేయులు, మేకల మల్లేశం, మాధడి పద్మ,పుల్లె రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తోడ్పడాలి

**-రామగిరి ఎస్సై కటికే రవిప్రసాద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తోడ్పడాలని రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ అన్నారు. రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ఎస్సై కటికే రవి ప్రసాద్ ఎన్నికల నియమావళి గురించి ప్రజలకు, యువతకు మరియు రాజకీయ వ్యక్తులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందరినీ ఉద్దేశించి రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అందరూ శాంతియుత వాతావరణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తోడ్పడాలని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కొనసాగించుటకు అందరూ సహకరించాలని తెలియజేయడం జరిగింది. ఎవరికైనా అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

**సూర్య మంథని**



ముత్తారం మండలం ఓడేడ్ సర్పంచ్ బక్కారావుపై మంగళవారం రాత్రి మహా ముత్తారం మండలం మీనాజీపేటలో జరిగిన దాడిని మాజీ మావోయిస్టు నేత బంగారపు చంద్రన్న తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ దాడిపై మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ అసత్యపు ఆరోపణలు సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంథని ఎమ్మెల్యే మాజీ నక్సలైట్లకు లైసెన్సు లేని తుపాకులు కత్తులు ఇచ్చి దాడులు చేస్తున్నారని మధుకర్ చెప్పడం ఆయన దిగజారుడు చర్యకు నిదర్శనం అన్నారు. కొన్ని దశాబ్దాలు ప్రజాక్షేత్రంలో ప్రజల కొరకు పోరాటం చేసిన తమను పుట్ట మధుకర్ అవమానపరిచేలా ప్రకటనలు చేయడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. విద్యార్థులు మేధావులు ప్రజాస్వామ్యవాదులు గ్రహించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ నక్సలైట్లు కొమురయ్య, చంద్రు శ్రీనివాస్, యేసుల పోచం, జంజర్ల శ్రీను, బొమ్మ బాపురెడ్డి, కండె గట్టయ్య, గాడెపు బానేష్, అడప శంకరయ్య, పావిరాల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# పతుల విజయ కోసం సతుల ప్రచారం

## - టిఆర్ఎస్ నుండి శాలిని రెడ్డి - బిజెపి నుండి జమునా రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

**రాజకీయాల్లో నాయకులకు ఎన్నికల్లో విజయం సాధించడం ముఖ్యం, ఎన్నికల్లో పోటీ చేసే తమ వారి గెలుపు కోసం నిరంతరం పోటీ చేసే అభ్యర్థులతో పాటు వారి ముఖ్య నాయకులు కార్యకర్తలు శ్రమిస్తుంటారు, ఎన్నికల్లో మహిళలు పోటీ చేస్తున్నప్పుడు వారి గెలుపు కోసం వారి భర్తలు శ్రమించడం సర్వ సాధారణం, ఇటీవలి కాలంలో పురుషులు పోటీ చేస్తున్న ప్రాంతాల్లో వారి విజయ కోసం వారి భార్యామణులు తన భర్త విజయం కోసం శ్రమిస్తున్నారు, అలాంటి వాతావరణమే హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంలో పతుల విజయం కోసం సతులు శ్రమిస్తున్న దృశ్యం కనిపిస్తుంది.**

### పాడి శాలిని రెడ్డి



హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గం నుండి అధికార బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి విజయం కోసం ఆయన సతీమణి పాడి శాలిని రెడ్డి ఎన్నికల ప్రచార యజ్ఞం లో భర్త వెంట ఉండి విజయంలో పాలు పంచుకుంటుంది, క్రికెటర్ గా భారతదేశానికి కొన్నాళ్లు సేవ చేసిన అనంతరం పాడి కౌశిక్ రెడ్డి 15 సంవత్సరాల క్రితం రాజకీయాల్లోకి వచ్చాడు 2018లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కౌశిక్ రెడ్డి అప్పుడు మంత్రిగా ఉన్న ఈటెల రాజేందర్ పై పోటీ చేసి 63 వేల కోట్లకు పైగా సాధించారు ఒక దశలో ఈటెల రాజేందర్ ఓడిపోతారన్న ప్రచారం కూడా జరిగింది తర్వాత పరిణామ క్రమంలో టిఆర్ఎస్లోకి వచ్చిన కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్పు అయ్యారు త్వరలో జరుగుతున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తుండడంతో తన భర్తను గెలిపించుకోవడానికి పాడి శాలిని రెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను కౌశిక్ రెడ్డి తో పాటు వేర్వేరుగా తిరుగుతూ ఓటర్లను కలుస్తూ ఓటును అభ్యర్థిస్తూ ఈ ఒక్కసారి తమ భర్త కౌశిక్ రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు హుజురాబాద్ ఆడబిడ్డగా పోటును అభ్యర్థిస్తున్నానని తన కొంగు పట్టి ఓటు బిక్ష పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు రాజకీయాలకు ప్రసంగాలకు కొత్త అయినప్పటికీ శాలిని రెడ్డి తన మాటలతో అభ్యర్థులతో ప్రజల మనసులు ముఖ్యంగా మహిళల మనసులను గెలుచుకుంటున్నారు సభలలో శాలిని రెడ్డి మాట్లాడుతున్న సందర్భంలో పలువురు మహిళలు ఆమెపట్ల సానుకూలంగా మాట్లాడుతున్నారు, ఇంతే కాకుండా ఆమె ఇతర మహిళ నాయకురాళ్లతో కలిసి నేరుగా మహిళల వద్దకు, ప్రజల వద్దకు వెళ్లి ఓటును అభ్యర్థిస్తున్నారు పలు గ్రామాల్లో ఆమెకు మహిళల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది, పాడి కౌశిక్ రెడ్డి 12 ఏళ్ల కూతురు శ్రీనిక రెడ్డి సైతం మా డాడీ ని గెలిపించాలని ప్లీజ్ ఒక్కసారి మీ డాడీకి ఓటు వేయాలని అడుగుతుండడం కౌశిక్ రెడ్డికి మరో కలిసొచ్చే అంశం.

### ఈటెల జమునా రెడ్డి



హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా 8వ సారి పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్ విజయం కోసం ఆయన సతీమణి ఈటెల జమున రెడ్డి నియోజకవర్గమంతా తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు ఇంతవరకు ఈటెల రాజేందర్ నియోజకవర్గంలో పర్యటించినప్పుడు అప్పుడప్పుడు ఈటెల జమున కూడా భర్త విజయం కోసం పర్యటించేది కానీ ఈసారి ఈటెల రాజేందర్ హుజరాబాద్ తో పాటు గజ్వేల్ లో కూడా పోటీ చేస్తుండడంతో నియోజకవర్గానికి ఎక్కువసార్లు ఈటల రాజేందర్ వచ్చే పరిస్థితి లేకపోవడంతో జమునా రెడ్డి భర్త విజయం కోసం చాలెంజిగా తీసుకొని పర్యటన చేస్తున్నారు నేరుగా కార్నర్ మీటింగ్లు పెడుతూ ప్రజలను తన భర్త ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు గత ఎన్నికల్లో ఈటెల రాజేందర్ తో కలిసి పర్యటించిన ఆమె ఈసారి మాత్రం తానే ఒంటరిగా తిరుగుతూ ప్రచార ఆయన నిర్వహిస్తున్నారు, తన భర్త గెలుపే ధర్మం గెలుపనీ చెబుతుంది. ఏది ఏమైనా పతుల విజయం కోసం సతులు ప్రచారం నిర్వహిస్తుండగా ప్రజలు ఎవరికి జై కొడతారో తెలియాలంటే డిసెంబర్ 3 వరకు ఆగాల్సిందే.

## ఎన్నికల నియమావళి ఉల్లంగిస్తే సి విజిల్, పోలీస్ కు ఫిర్యాదు చేయాలి

**-ఏసీపీ కరుణాకర్ రావు**

**సూర్య, చొప్పదండి**



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు సజావుగా శాంతియుత వాతావరణంలో జరగాలని చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు పోలీస్ శాఖ తరపున భరోసా కల్పిస్తూ చొప్పదండి పట్టణంలో పోలీస్ లు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.కరీంనగర్ రూరల్ ఏసీపీ టీ. కరుణాకర్ రావు,చొప్పదండి సీఐ జి. రవీందర్, తిమ్మాపూర్ సీఐ ఇంద్రశేఖారెడ్డి, మానకొండూర్ సీఐ రాజకుమార్, చొప్పదండి ఎస్ ఐ.ఎం . ఉపేంద్ర చారీ, రామడుగు ఎస్ ఐ టీ. తిరుపతి , గంగాధర ఎస్ ఐ అభిలాష్ లో ఆధ్వర్యంలో ఆర్ ఎస్ ఐ లు, బీఎస్ఎఫ్ బలగాలు, కరీంనగర్ స్పెషల్ అసాల్ట్ టీములు మొత్తం 150 మందితో కలిసి ఈ ఫ్లాగ్ మార్చు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఏసీపీ మాట్లాడుతూ ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ఎవరికి భయపడకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే సి విజిల్ లేదా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఎన్నికల సందర్భంగా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ముందస్తుగా బైండోవర్ చేయబడిన వారు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన వొడితల ప్రణవ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గండవేణి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకావర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతి చెందిన కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యకుడు తాళ్లపల్లి సమ్మయ్య, మాజీ సర్పంచ్ మధుకర్, దుర్గం బిక్షపతి, బండారి రమేష్, పానుగంటి రాజు, బండారి రవి, మహమ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభను సక్సెస్ చేయండి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఈనెల 23వ తేదీ గురువారం రోజున జమ్మికుంట పట్టణంలో జరిగే కాంగ్రెస్ విజయభేరి సభను సక్సెస్ చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సొల్లు బాబు కోరారు. బుధవారం హుజురాబాద్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని తీసుకొని రావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. అధిక సంఖ్యలో కార్యకర్తల హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, టౌన్ ఎస్సి సెల్ అద్యక్షులు ఎర్ర రవీందర్, బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షులు, బీసీ సెల్ టౌన్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, మహిపాల్, ఎర్ర రమేష్, గంట కుమార్, ఎర్ర శ్రీను, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అసిఫ్ నగర్ లో గంగుల కమలాకర్ కు మద్దతుగా ప్రచారం

**సూర్య,కరీంనగర్ రూరల్**

బుధవారం రోజు కొత్తపల్లి మండలంలోని అసిఫ్ నగర్ (బావుపేట) గ్రామం లో కొత్తపల్లి మండల ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్ కి మద్దతుగా గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీలత మాట్లాడుతూ అడగకుండా మనకు అభివృద్ధి చేసే వ్యక్తి గంగుల కమలాకర్ అని అన్నారు మన గ్రామం ని ఎంతగానో అభివృద్ధి చేసారు మళ్ళీ మనం అందరం కలిసి మన అమూల్యమైన ఓటు గంగుల కమలాకర్ కు కారు గుర్తు కి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించుకుందాం అని అన్నారు ఈ ప్రచారం లో గ్రామ మహిళలు గ్రామ నాయకులు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## రెండు రోజుల్లో ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ పూర్తి చేస్తాం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డులను రెండు రోజుల్లోగా పంపిణీ పూర్తి చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి పాల్గొన్నారు.అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 10 లక్షల 59 వేల 215 ఓటర్లలో ఇప్పటి వరకు 7 లక్షల 37 వేల773మంది ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు త్వరితగతిన ఓటరు సమాచార స్లిప్పులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.జిల్లాకు వచ్చిన లక్ష 11 వేల 931 ఓటర్ గుర్తింపు కార్డులలో 1లక్ష 09వేల 509 కార్డులను పంపిణీ చేయడం జరిగిందని మిగతా ఓటరు గుర్తింపు కార్డులను రెండు రోజుల్లోగా పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఆబ్సెంటి ఓటర్లు కోసం 1195 పోస్టల్ బ్యాలెట్స్12డి అందించడం,హోమ్ ఓటింగ్ కోసం 31 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 1338 పోలింగ్ కేంద్రాలకు 1477 పోలింగ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిసెప్షన్ అండ్ రిసిప్షన్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు.జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్



నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని అన్నారు.జిల్లా పరిధిలో ఎన్నికల ప్రచార నిమిత్తం రాజకీయ నాయకులు నిర్వహించే సమావేశాలకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఇప్పటివరకు జిల్లాలో 18 ఎంసిసి ఫిర్యాదులు అందాయని వాటిలో 6 పరిష్కారం చేయడం జరిగిందన్నారు.నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, కరీంనగర్ రిటర్నింగ్ అధికారి మహేశ్వర్, జిఎం డి ఐ సి నవీన్ కుమార్, ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాసరావు, డి పిఓ వీర బుచ్చయ్య, డి ఆర్ డి ఓ శ్రీలత, సిపి ఓ కొమరయ్య, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో చేరిన యువకులు

**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**

గంగాధర మండలం కొండన్న పల్లి గ్రామానికి చెందిన 100 మంది యువకులు బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ప్రజాప్రతినిధులు తమ స్వార్థం కొరకు పార్టీ మారిన మేము మాత్రం టిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ వెంటే ఉంటామని అందుకే పార్టీలో చేరామని యువకులు తెలిపారు. స్థానికుడైన రవిశంకర్ ను గెలిపించుకుంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని అన్నారు.చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుంకె రవిశంకర్ తో సాధ్యమని భావించి పార్టీలో చేరామని అన్నారు.



# కార్మికుల పక్షాన నిలబడిన వారికే మా కార్మికుల ఓట్లు వేస్తాం

## కార్మిక ప్రజాసంఘాల నాయకులు అరుణ్ కుమార్



**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలో సుమారు 400ల మంది కార్మిక ప్రతినిధులు హాజరైనారు. ఇటీవలే అనారోగ్యంతో చనిపోయిన కార్మికులకు మొదటగా సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం జాలపల్లి మనోజ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా సిఐటియూ జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్మిక ప్రజాసంఘాల ప్రతినిధి మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కార్మికుల బ్రతుకులు మారడం లేదని అన్నారు, రెక్క కాడితే కానీ డొక్కాడని కార్మికుల జీవితల్లో వెలుగులో నింపే వారే కరువయ్యారని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించిన వారికే మా కార్మికుల ఓట్లు వేస్తామని అన్నారు, రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి జరిగేలా మేనిఫెస్టోలో పెడితేనే కార్మికుల అండ ఉంటుందని అన్నారు.కార్మికులకు సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాలని అన్నారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు.గ్రామపంచాయతీ కార్మికులకు గౌరవ వేతనాన్ని పెంచి,పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.మండలంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన గిరిజనేతర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణాల పేదలకు పోడు పట్టాలి ఇవ్వాలని అన్నారు. పోడు భూముల కోసం పోరాడిన ప్రజాసంఘాల నాయకులపై పోడు రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని అన్నారు. వీర్నపల్లి వెంకట్రాయు ని చెరువులో భూములు కోల్పోయిన దళిత భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.మండలంలో వేలాది మంది కార్మికులు కార్మిక సంఘాలు ఉన్నప్పటికీ కార్మిక భవనం లేకపోవడంతో ప్రతి నెల చెట్ల కింద సమావేశాలు జరుపుకుంటు ఇబ్బందులు పడుతున్నామని మండల కేంద్రంలో కార్మిక భవనం నిర్మాణం చేయాలని కోరారు పై సమస్యల పరిష్కారాలు పరిష్కారానికి అండగా నిలబడిన వారికే కార్మికుల మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య, హమాలి సంఘం మండల అధ్యక్షుడు అన్నారం రాజేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు దేవయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఫ్రూట్స్ డే సెలబ్రేషన్స్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలోని రంగంపేట్ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ఫ్రూట్స్ డే సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు రకరకాల పండ్ల వేషధారణలతో వాటి విశిష్టత వివరించడం జరిగింది. విద్యార్థులకు రోజు పండ్లు తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించడం జరిగింది.ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థినీ విద్యార్థులు ఆడుతూ పాడుతూ వివిధ విషయాలను నేర్చుకోవచ్చు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె. ప్రవీణ్, ఉపాధ్యాయినిలు టి మానస, వీణ, దివ్య ,రాణి,జి. సుజాత, కె.రూప, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

**సూర్య బోయిన్ పల్లి**



మండలంలోని మనువడ గ్రామంలో ఎంపీటీసీ ఐరెడ్డి గీతామల్లరెడ్డి, మండల యూత్ అద్యక్షుడు కట్ట గోవర్ధన్ గౌడ్, బిఅర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో బుధవారం భారీ సంఖ్యలో యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు. సీఎం కెసిఆర్ కళలు కన్న బంగారు తెలంగాణ కావాలంటే మరొక్కసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. చొప్పదండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సంఖ్య రవిశంకర్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఐరెడ్డి గీతా మల్ల రెడ్డి, కట్ట గోవర్ధన్ గౌడ్, ఉప సర్పంచ్ మోతే ఎల్లారెడ్డి, బిఅర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తల్లపెల్లి రాజేశం, యూత్ అధ్యక్షుడు కర్నె నరేష్, రామిడి రాజు, అర్కుట్ ప్రశాంత్, వెంకటి,సాయి,మధు, ప్రేమ్ చంద్, అజయ్, పాల్గొన్నారు.

## హెూమ్ ఓటింగ్ కార్యక్రమం ప్రారంభం

**సూర్య బోయిన్ పల్లి**



అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా తెలంగాణలో ఎన్నికల కమిషన్ మొదటిసారి వయో వృద్ధులకు వికలాం గులకు పోలింగ్ కేంద్రానికి వచ్చే ఇబ్బందులు పడకుండా హెూమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించగా బోయిన్పల్లి మండలంలో 23 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకోగా ఎన్నికల అధికారులు వారి ఇంటి వద్దకు వెళ్లి నిబంధనల ప్రకారం ఓటింగ్ ప్రక్రియ అత్యంత గోప్యంగా నిర్వహించారు.పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు వీడియోలో చిత్రీకరిస్తూ పోలింగ్ నిర్వహించగా వయోవృద్ధులు వారి ఓటు హక్కును ఇంటి వద్దనే వినియోగించుకున్నారు. ఎస్ ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎన్నికల అధికారులు ఏపీవో పిఓ అబ్జర్వర్ మండల ఆర్ ఐ బాలయ్య పోలీస్ సిబ్బంది కోటి ఉన్నారు

## ఎన్నికల ప్రశాంత నిర్వహణ దృష్ట్యా ఫ్లాగ్ మార్చ్

**సూర్య,రాయికల్**

రానున్న అసెంబ్లీ ఎన్నికల ప్రశాంత నిర్వహణకై జగిత్యాల బీ ఎస్ ఎఫ్,పోలీస్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ రాయికల్ పట్టణంలో నిర్వహించారు.బుదవారం సాయంత్రం 4 గంటలకు శివాజీ విగ్రహం వద్ద నుండి బస్టాండు,గాంధీ చౌక్ మీదుగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలో పాఠశాల విద్యార్థులు,పలువురు నాయకులు జవానులకు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ భీమ్ రావు,బీ ఎస్ ఎఫ్ అసిస్టెంట్ కమాడెంట్స్ దీపాంకర్,సురేష్,జగిత్యాల రూరల్ సీఐ ఆరీఫ్ అలీ ఖాన్,ఆర్ ఐ వేణు,రాయికల్ ఎస్సై అజయ్,రూరల్,సారంగాపూర్,బీర్పుర్ ఎస్సై లు, ఆర్ ఎస్సైలు,బీ ఎస్ ఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నరు.



## పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్

### -పట్టణ సి.ఐ ఉపేందర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడంలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు బుధవారం సిరిసిల్ల పట్టణ కేంద్రంలో బిఎస్ఎఫ్,జిల్లా జిల్లా పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ ఉపేందర్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ,పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని నేతన్న చౌక్ వద్ద నుండి సంజీవయ్య నగర్, ఆనంతనగర్, అశోక్ నగర్, పద్మనగర్,అంబికనగర్, %జీ.ా% నగర్,లలిత నగర్, రాజీవ్ నగర్ వరకు బిఎస్ఎఫ్ బలగాలు, జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఎన్నికలను శాంతియుత వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ లు అన్ని ప్రాంతల్లో నిర్వహించడం జరుగుతుందని,ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని వెల్లడించారు. ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయుధ బలగాలతో కూడిన బిఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని సిఐ తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ లో ఎస్.ఐ మల్లేశం,ఆర్ ఎస్.ఐ లు రాజు,రమేష్ పోలీస్ సిబ్బంది, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాం

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 7 లక్షల 11 వేల ఓటర్లలో ఇప్పటి వరకు 5 లక్షల 73 వేల ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు త్వరితగతిన ఓటరు సమాచార స్లిప్పులు అందించేందుకు చర్యలు



తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో 98 వేల 348 ఓటరు గుర్తింపు కార్డులు ముద్రణకు ఆర్డర్ పెట్టామని, ఇప్పటివరకు 72 వేల 753 ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేశామని అన్నారు. 14 వేల 962 ఓటరు గుర్తింపు కార్డులు నేడు జిల్లాకు చేరుకోనున్నాయని, మిగిలిన ఓటరు గుర్తింపు కార్డులు త్వరలో రానున్నాయని, వీటిని త్వరితగతిన పంపిణీ చేసేందుకు అదనపు బూత్ స్థాయి అధికారుల బృందాలను ఏర్పాటు చేసి నవంబర్ 27 వరకు పంపిణి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 2 బ్యాలెట్ యూనిట్లను వినియోగిస్తున్నామని, రెండవ బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని, ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ నవంబర్ 24 లోపు పూర్తి చేస్తామని అన్నారు. పెద్దపల్లిలో ఇంటి నుంచి ఓటు సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, నేటి నుంచి రామగుండం, మంథనిలో సైతం ఇంటి వద్ద నుంచి ఓట్ల సేకరణ ప్రక్రియ ప్రారంభిస్తున్నామని రెండు రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు. పోలింగ్ నాడు విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు నవంబర్ 25 నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎన్నికల ప్రచార నిమిత్తం రాజకీయ నాయకులు నిర్వహించే సమావేశాలకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఇప్పటివరకు జిల్లాలో 21 ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడం జరిగిందని, నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఢిల్లీకి గులాములు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు

**- దొంగ డ్రామాలు ఆడి ఎంపీ గా గెలిచిన సంజయ్. - ఏ వ్యాపారం చేసి వందల కోట్ల రూపాయలు సంపాదించావో చెప్పాలి**
**- సంజయ్ అవినీతి సొమ్మును బరాబర్ తీసుకోండి.. - కారు గుర్తుకు ఓటు వేయండి - మెడికల్ కాలేజీలో సగం ఉద్యోగాలు కొత్తపల్లి వారికే**
**- కాంగ్రెస్ మాయ మాటలు నమ్మితే..కరెంటు కోతలు తప్పవు - కెసిఆర్ చేతిలో తెలంగాణ ఉంటేనే పిల్లలకు బంగారు భవిష్యత్**
**- కొత్తపల్లి ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గంగుల కమలాకర్**

**సూర్య,కరీంనగర్ రూరల్**

బీజేపీ కాంగ్రెస్ పార్టీలు ఢిల్లీకి, ఆంధ్ర నాయకులకు గులాములని వారి మాయ మాటలు నమ్మి మోసపోతే తెలంగాణ అంధకారం అవుతుందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కొత్తపల్లి మండల కేంద్రములో బుదవారం మంత్రి గంగుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్థులు డప్పు చప్పుళ్ళతో పెద్ద ఎత్తున మంత్రి గంగుల కు స్వాగతం పలికారు. మంత్రి గారు ఇంటింటా తిరుగుతూ ఓటు



అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గుండె నొప్పి అని చెప్పి దొంగ డ్రామాలు ఆడి ఎంపీ అయిన బండి సంజయ్ గెలిచిన తర్వాత నాలుగున్నర ఏళ్లుగా పత్తా లేకుండా పోయి మళ్ళీ ఎన్నికలు రాగానే ఓట్ల కోసం వస్తున్నాడని అన్నారు. బీజేపీ అధ్యక్షుడిగా కోట్ల రూపాయ లు వసూళ్లు చేసి ఆ అవినీతి సొమ్ముతో గెలిచేం దుకు వస్తున్నాడని అన్నారు. ఓటు కు ఇరవై వేలు ఇచ్చేందుకు సిద్ధమైన బండి సంజయ్ వద్ద డబ్బును తీసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కోట్ల రూపాయలు పంచుతున్న సంజయ్ ఏ వ్యాపారం చేసి డబ్బులు సంపాదించాడో చెప్పాలని డిమాండ్ చేశారు. దొంగకు టికెట్ అమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మవద్దని..కాంగ్రెస్ ను నమ్మితే



మళ్ళీ కరెంటు కోతలు తప్పవు అని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కెసిఆర్ చేతిలో సుభిక్షంగా ఉందని ..కెసిఆర్ చేతిలో తెలంగాణ ఉంటేనే పిల్లలకు బంగారు భవిష్యత్ అని అన్నారు. తెలంగాణ ను దోచుకు నేందుకు ఆంధ్ర నాయకులు బీజేపీ కాంగ్రెస్ రూపంలో ఒక్కటయ్యారు అని ఒక్క ఓటు తప్పు జరిగితే తెలంగాణను ఆంధ్రలో కలుపుతారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తపల్లి లో నిర్మించే మెడికల్ కాలేజీలో యాభై శాతం ఉద్యోగాలు స్థానిక కొత్తపల్లి వారికే ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ఆయా గ్రామాల సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం

**-కోరుకంటి చందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి**
**-ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో హోంమంత్రి మహమూద్ అలీ**

**సూర్య-గోదావరిఖని:**





దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీ సంక్షేమానికి నిధులను ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమని హోం మంత్రి మహమూద్అలీ అన్నారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి ఓ ప్రైవేటు గార్డెన్స్ లో నిర్వహించిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్తో కలిసి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఏనాడు కూడా ముస్లింల సంక్షేమం కోసం ఆలోచన చేయలేదని, కాంగ్రెస్ పాలనలో పేదరికం పెరిగిందే తప్పా మన బతుకులు మారలేదని అన్నారు. ముస్లింలు అంటే కాంగ్రెస్ అని చెప్పుకునే నాయకులు.. ముస్లింలకు ఏమి చేశారో చెప్పాలని సవాలు విసిరారు. కేవలం ముస్లింల ఓట్ల కోసం మాత్రమే కాంగ్రెస్ పార్టీ మాట్లాడేది తప్పా, మన బాగు కోసం కాదనే విషయాన్ని ముస్లిం మైనార్టీలు గుర్తిం చాలని కోరారు. మైనార్టీల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదేనని, విదేశాల్లో చదివే విద్యార్థులకు రూ.20లక్షల ఆర్థిక సహాయం చేస్తుందని, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధిలో రాణించేందుకు ఆర్థికంగా ప్రోత్సహించడం జరుగు తుందని వివరించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహమూద్అలీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి ముస్లిం మైనార్టీలు మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా...**

**-ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

ముస్లిం మైనార్టీలకు అన్ని విధాల అండగా ఉంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ భరోసా ఇచ్చారు. ముస్లిం మైనార్టీలను బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ వారి అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న హోం మంత్రి మహమూద్అలీని ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మణరావు, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, కౌశిక హరి, మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యులు తస్నీంభాను, మహమ్మద్ రఫిక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పి.టి.స్వామి, జహిద్ పాషా, గౌస్ పాషా, సలీం హమీద్, ముస్లిం మైనార్టీ నాయకులు జలీలోద్దీన్, జమీల్, నసీమ్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గంగానగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫీ, రహీం, మీర్జా, ఫయాజ్ బాబా, టిప్పు సుల్తాన్, సద్దాం హుస్సేన్, మెహబుబ్, చాంద్ బీఆర్ఎస్ పార్టీ లో చేరగా వారికి ఎమ్మెల్యే చందర్ గులాబి కండువాలు కప్పి ఆహ్వానించారు.

# యాభై ఏళ్లలో గుడ్డి గుర్రాలకు పండ్లు తోమారా

**- కాంగ్రెస్ పార్టీ వస్తే మళ్ళీ చీకటి రోజులే**
**- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య ధర్మపురి / వెల్గటూర్**



యాభై ఏళ్లలో కాంగ్రెస్ వాళు గుడ్డి గుర్రాలకు పండ్లు తోమారా అని ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్, బూరుగు పల్లి, రాయపట్నం గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు నిండాయి. ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు పని చేస్తూ వచ్చారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడ న్నా అమలవుతున్నాయా? ఆలోచించాలని కోరుతున్ననని అన్నారు.కాంగ్రెస్ పాలనలో కరెంటు, సాగునీటికి ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడు మళ్లీ ఆ దిక్కు మాలిన పాలన రాష్ట్రం కావాలా? అని మంత్రి ప్రశ్నించారు. తెలంగాణ పక్క ఆనుకొని కర్ణాటక ఉంటుంది. ఆ రాష్ట్రంలో రైతుబంధు లేదు, కరెంటు లేదు, నీళ్లు వస్తలేవు, రైతుబీమా లేదు, ఆడపిల్లల పెళ్లి చేసుకుంటు కల్యాణలక్ష్మి రాదు, ముసలివారికి ఆసరా పింఛన్లు రావడం లేదని, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం వారి ప్రవర్తన విభిన్నంగా ఉంది, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రకటించింది, కాంగ్రెస్ పార్టీ మంత్రి సూటి ప్రశ్న అడిగారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదు.. ఈ సంక్షేమ పథకాలు అక్కడ అమలు చేసి, తెలంగాణ లో మాట్లాడాలి, గత50 సంవత్సరాలు రాష్ట్రం లో దేశంలో పాలించింది కదా మరి కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎందుకు ప్రవేశపెట్టడం లేదు.ఎప్పుడు గుడ్డి గుర్రాలకు పండ్లు తోమారా.. అని మంత్రి అన్నారుకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుగుతూ ఒక్క చాన్స్ ఇవ్వండి అని అడుక్కుంటున్నడు. ఆయనకు, మీ అందరికీ గుర్తు చేస్తున్నా. 75 స్వాతంత్ర్యం అనంతరం ఒక్కఛాన్స్ కాదు.. మన రాష్ట్రంలో పది చాన్స్లు ఇచ్చాం అని అన్నారు.అభివృద్ధి కి ఓటు వేయాలని మంత్రి ప్రజలను అభ్యర్థించారు.





**సూర్య -కోరుట్ల**

కోరుట్ల నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ గెలుపు కోసం బుధవారం 16వ వార్డ్ కౌన్సిలర్ బలిజ పద్మా- రాజారెడ్డి ఇస్త్రీ చేస్తూ ఓటు అడుగుతున్న దృశ్యం

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు ప్రయోజనం

**- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్**

**సూర్య, వీణవంక**

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండల ంలోని రెడ్డిపల్లి, శ్రీరాముల పేట, కోర్కల్, లస్మక్కపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహిచగా మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజ యం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసిఆర్ అవినీతి పాలన నడుస్తోందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని, మంచి పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు వంద శాతం కట్టుబడి పని చేస్తుంద న్నారు. అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెల 2500, రూ. 500 గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి పంటకు 500 బోనస్ అందుతుం దన్నారు. గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు 50 లక్షలు, ఉద్యమ కారులకు 250 చ.గ ఇంటి స్థలం, యువ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డులు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత కింద వృద్ధులకు, వికలాం గులకు 4 వేల పెన్షన్, 10 లక్షల ఆరోగ్య శ్రీ భీమా కల్పిస్తామన్నారు. హుజురాబాద్ నియోజక వర్గంలో సొంత ఖర్చులతో ప్రతి మండలానికి స్టడీ సెంటర్, గ్రంథాలయాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, యువకులు, ఓటర్లు ఆలోచించి మీ బిడ్డగా నిండు మనసుతో దీవించి హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సుకసి యాదగిరి, గుంటి రవీందర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, జున్నుతుల మధుకర్ రెడ్డి, చింతల హరీష్ రెడ్డి, అడిగోప్పుల సంపత్, అనిల్ రెడ్డి, వెంకన్న, సురేందర్ రెడ్డి, సంపత్, శ్రీపతి రెడ్డి, గట్టయ్య, మధుకర్ బిక్షపతి, సదాశివరెడ్డి, బుర్ర రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



